# ఆనటుగురా...

## -ఐ.ఎ.నరసింహాం

"డియర్ మదన్!

మీ పేరు నాకెలా తెలిసిందని ఆశ్చర్యపోతున్నారా...

ప్రతి రోజూ క్రమం తప్పకుండా టంచనుగా సాయంత్రం ఐదు గంటలయే సరికి నాగావళి నది బ్రిడ్జి మీద కూర్చొనే మిమ్మల్నీ, మీ మిత్ర బృందాన్ని నేను గమనిస్తూనే వున్నాను.

ఎప్పుడూ పుస్తకాల మధ్య మునిగిపోయే నాకు ఆ సమయంలో అక్కడ కూర్చుని చల్లని గాలి తెమ్మెరలను ఆస్వాదిస్తుంటే ఎంతో రిలీఫ్‌గా వుంటుందనే కోరికతో నేను సరిగ్గా ఆ సరికి అక్కడికి చేరుకుంటున్నాను.

మీరుండే చోటు నాకు నచ్చిందో లేక నేనుండే చోటే మిమ్మల్ని ఆకర్షించిందో తెలీదుగానీ మీరు నాకు ఓ రెండు మూడు అడుగుల్లోనే మకాం పెడుతున్నారు. నాకు మీ రాక— వచ్చాక మీ మాటలు భలే ఆనంద పరుస్తున్నాయి. నిజానికి మీరు గొప్ప జోకర్లు. బహుశా కవులు కూడానేమో.... మీరు కవితాపఠనం చేస్తూ, తుళ్ళుతూ, కేరుతూ, చప్పట్లు కొడుతూ, డాన్స్ చేస్తూ, వచ్చిపోయే అర్ధనగ్న సుందరీమణులను, అందమైన అతివలను అంగాంగ వర్ణన చేస్తూ (పరోక్షంగానే అనుకోండి) తెగ సంబరంతో హుషారుగా గడుపుతున్నారు. అప్పట్లో మీలో మీరు పిల్చుకుంటుంటే విన్నాను. మీ పేరు, మీ ఫ్రెండ్స్ పేర్లు వరుసగా విక్రమ్, అరవింద్, కరుణాకరణ్ అని.

మీలాగే అందరి పేర్లూ అందమైనవే. అసలు నేనీ వుత్తరం ఎందుకు రాస్తున్నానంటే?...

మా ఇంట్లో వున్న ఓ పాతకాలపు గ్రంథరాజం (మా నాన్నగారి తల్లి) నన్ను చూసి—

"ఒసెయ్ పిల్లా! ఏమిటే... ఏమిటే నీ మిడిసిపాటు, నీ వయ్యారం, నీ వ్యవహారం...

వెధవ కాలేజీ కన్నా ఎలిమెంటరీ స్కూలు నయం. పిల్లలు అణుకువగా వుంటూ సహజమైన అందంలో స్వచ్ఛంగా కనిపిస్తారు. మీ కాలేజీ పిల్లలున్నారు చూశావ్ అందరూ గాడిదలె.

సారీ మా బామ్మ మాట సుగుండి! ఆ వయసులో కాలేజీ చదువుకునేందుకు ఉపనా గుడదు. అల్లర్లకు, రౌడీతనానికి ఆలవాలమౌతుంది.

అందమైన మగాడు కనిపిస్తే ఆడది విరగబడిపోతుంది. ఆడదాన్ని చూస్తే మగాడికి నరాల్లో సలుపు పుడుతుంది. ఈ బాధ నివారణకు నోటి ద్వారా అశ్లీల కవిత్వాన్ని ఆశువుగా చెప్తాడు"

అదే ఆ మాట చెప్పటానికే మా బామ్మ మాటను ఉదాహరణగా చెప్పవలసి వచ్చింది.

మీది సహజ కవిత్వమా లేక నా కోసం, నన్ను నా అందాన్ని చూసి పుట్టుకొచ్చిన కవిత్వమా?

ప్లీజ్ నాకు తెలుసుకోవాలని వుంది. మీ కవిత్వ లక్ష్యాన్ని కాదు— నా అందం గురించి.

నన్ను నేను అద్దంలో చూసుకుంటే ఏమీ అనిపించటంలేదు. మీకు నేనెలా కనిపిస్తున్నానో నిజంగా నేను అందమైన దాన్ని ఔనో కాదో తెలుసుకోవాలని వుంది.

ఐనా ఇదేం కోరిక—

ఆ వుత్తరం చదివి యురేకా గెంతులేశాడు మదన్. ఆనందంతో పొంగిపోయాడు. ఆ వుత్తరంలో ఆమె పేరుమీద వందలాది ముద్దులు పెట్టేసుకున్నాడు. ఆ క్షణం నుండి ఆమె సమయం కోసం నిరీక్షిస్తున్నాడు.

ఎందుకు రాస్తున్నానబ్బా!....ఆ అదే అబ్బ!... నేను చెప్పలేను.

మీరు విద్యాధికులు. నేను మీకు సమానమైన దాన్నే అనుకోండి...

నాదో చిన్న అనుమానం. సారీ మీరు మరోలా అనుకోనంటే—

నేను వంటింట్లో నడుస్తున్నా, అద్దం చూసుకుంటున్నా, చీపురు పట్టుకు తుడిచినా మా బామ్మ... అదే ఇలా ఏ ఆడపిల్లన్నా ఓ మగాడ్ని అడుగుతుందా అడుగుతుంది— అదీ ఎవరికీ?...

మీకర్థమైపోయి వుంటుంది.

నా యందు మీకెలాంటి అభిప్రాయం వుందో తెలియజేయగలరని ఆశిస్తున్నాను.

నిజానికి ఇద్దరం ఈ ఊరి వాళ్ళమే అయినా ఇన్ని విషయాలు ముఖస్తంలో అడగలేనుగా. అందుకే ఈ ఉత్తరాన్ని మీ కందజేస్తున్నాను. ఈ రోజు మళ్ళీ అక్కడే కలుద్దాం.

అన్నట్టు మరచిపోయాను. మీరు వచ్చేటపుడు నాపైగల అభిప్రాయంతో ఓ నాలుగులైన్లు కాగితం మీద రాసి తెస్తారు కదూ. సరిగ్గా సాయంత్రం ఏడు గంటలకు మీరు నాదగ్గరుండాలి. గుర్తుందిగా.

మీ—

సారీ పేరు చెప్పలేదుగా—

భార్గవి"

అంతే—

ఆ వుత్తరం చదివి యురేకా గెంతులేశాడు మదన్. ఆనందంతో పొంగిపోయాడు. ఆ వుత్తరంలో ఆమె పేరుమీద వందలాది ముద్దులు పెట్టేసుకున్నాడు. ఆ క్షణం నుండి ఆమె నిర్ణయించిన సమయం కోసం నిరీక్షిస్తున్నాడు.

ఆ టైమయింది.

అందంగా టాయ్‌లెట్టయి ఆమె మీద ప్రేమను కురిపిస్తూ ఆమె అందాన్ని అపురూపమైన పదాలతో కవితలు రాసి ఆమె ముఖం నుండి పాదాలవరకూ నర్మగర్భ సంభాషణలను పేర్చి అలంకరించిన కాగితాన్ని జేబులో పెట్టుకుని వడివడిగా నడక ప్రారంభించాడు.

ఆమె అక్కడే వుంది. వచ్చి పావుగంటపైనే అయిందట. ఇదీ ఆమెను చేరుకున్న వెంటనే అన్న చిలిపి మాట.

"సారీ— మీరిచ్చిన టైముకి అక్షరాల ఓ నిమిషం కూడా తప్పలేదుగా" అంటూనే ఆమె ముందు నిలబడ్డాడు మదన్.

"కూర్చోండి!" అంది భార్గవి.

ఇబ్బందిగానే కూర్చున్నాడు మదన్. అప్పుడప్పుడు ఆమె కళ్ళవేపు తొంగి చూస్తున్న దొంగ చూపుల్ని పసిగట్టిందేమో ఆమె చిలిపిగా, అందంగా, ఆహ్లాదకరంగా నవ్వింది.

"ముద్దమందారం లాంటి ముఖం. ఆల్చిప్పల లాంటి కళ్ళు. గోదావరి తరంగాలు లాంటి జుత్తు మిమ్మల్నిలా చూస్తుంటే ఉషోదయపువేళలో మంచుతో వున్న మల్లెమొగ్గ గుర్తుకొస్తోంది. అంతేకాదు. ఈ కాగితంలో మీ అందానికి నేనిచ్చిన నిర్వచనాలు ఇంకా చాలా వున్నాయి. చదువుకోండి"

ఆమె చదివింది.

"ఛీ పాడు" అంటూనే ముసిముసిగా నవ్వుతూ ఆ కాగితాన్ని నదిలో జారవిడిచింది.

అంతే—

ఒక్కసారి అటువేపు తిరిగిపోయాడు మదన్.

భార్గవి ఆశ్చర్యంగా చూసింది "ఏం కోపమొచ్చిందా?" అంది— కొంత బుజ్జగించినట్టుగా.

"మరి రాదా? నేనెంతో ప్రేమతో తల్లబద్దలుచేసుకుని రాసిన కవిత్వం గంగపాలు కావటానికేనా...

"అంటే నా అందం సహజమైనదేం కాదన్నమాట' అంది భార్గవి.

"ఛ ఛ అవేం మాటలు? నువ్వు అక్షరాలా అందమైన దానివే. కాకపోతే నువ్వు చేసిన పనికి బాధనిపించింది" అతను ఏకవచనంలోకి దిగాడు.

"నువ్వు రాసిన అక్షరాలు నా గుండెలో దాచుకున్నాక ఇంక ఆ కాగితం ఎందుకు? నువ్వు ఈ విషయంలో నీ మిత్రులలాంటి వాడివి కావని నా అభిప్రాయం. నువు



కూడా అపార్థం చేసు[illegible] మదన్'' అంది భార్గవి ఆ వచనంలోనే.

తుళ్ళిపడ్డాడు మదన్ ''నీ మాటల్లో నువు కూడా అంటున్నావు మా వాళ్లెవరన్నా ఇంతకుముందు నిన్నపార్థం చేసుకున్నారా'' అన్నాడు మదన్.

''ఔను! ఈ రోజు మీ నలుగుర్ని కలుసుకోవడంతోనే గడిచిపోయింది. నీ కంటే ముందు ఆ ముగ్గురూ వచ్చి వెళ్ళారు. వాళ్ళు నన్ను తిరస్కరించారు''

గుండాగినట్లయింది మదన్‌కి. తరువాత నెమ్మదిగా అన్నాడు ''ఏ విషయంలో?'' అని.

''నన్ను పెళ్ళి చేసుకోవటానికి''

''పెళ్ళా?''

''ఔను. నన్ను ప్రేమించి చాలా దగ్గరైన మీ నలుగుర్ని కాక ఇంకెవర్నడగ్గల నా మాట?'' అంది భార్గవి.

''వాళ్ళేమన్నారు?''

''ఏమంటారు? ముందు మీలాగే ఆశ్చర్యపోయారు. తరువాత ఒక్కొక్కరూ ఒక్కో సాకుతో తప్పించుకున్నారు. తరువాత అందరూ నిన్నే పెళ్ళి చేసుకోమన్నారు. అప్పుడు కూడా వారి ప్రేమ నీపై, నాపై శాశ్వతంగా వుంటుందని కూడా హామీ ఇచ్చారు'' అంది భార్గవి.

''రాస్కెల్స్ నేను పెళ్ళి చేసుకోవాల'' పళ్లు పటపట నూరాడు మదన్.

''వాట్ నువ్వూ చేసుకోవా?'' అంది భార్గవి.

''నేను కూడా నిన్ను పెళ్ళి చేసుకోను'' ధృఢంగా అన్నాడు మదన్.

''మైగాడ్!''

''ఔను అంతమంది మగాళ్ళతో నువ్వు అసభ్యంగా ప్రవర్తించి సిగ్గూ ఎగ్గూ లేకుండా పెళ్ళి చేసుకోమంటే కాదన్నారని చెప్తూ నన్ను పెళ్ళి చేసుకోమంటున్నావ్. ఏం నేను మాత్రం మగాడ్నికానా, నాకు కూడా నీ ప్రవర్తన అసభ్యంగా వుండదా?....'' సూటిగానే అన్నాడు.

''సారీ— మీ నలుగురూ కలిసే నన్ను ప్రేమించారు మీ నలుగుర్లో నేనెవర్నీ వదలుకోలేను. నాకేం అభ్యంతరం లేదు. పోనీ మీ నలుగురూ నన్ను పెళ్ళి చేసుకోకూడదు?''

''నాన్సెన్స్ ఇదేం భారతం నాటి రోజులా ఐదుగురు భర్తలతో వున్న ద్రౌపతిలా నువ్వు నటించడానికి'' మదన్ కోపంతో ఊగిపోతున్నాడు.

''చూడు మిష్టర్ అదే నా మాట కూడా.

ఆడదాన్ని చూసి ఆరాటపడేముందు మీ మీ భవిష్యత్‌లు గుర్తుంచుకోండి. ప్రతి ఆడది మీ దృష్టిలో అబల కాదు. మీ ప్రేమలో అవివేకం వుంటుంది, మా ప్రేమలో వివేకం వికసిస్తుంది. మీరు వర్తమానంలో కొట్టుకుంటుంటే. మేం భావి భవిష్యత్ కోసం పునాదులేస్తాం.

నేను పెళ్ళి ప్రసక్తి లేకుండా నా శరీరాన్ని అప్పగిస్తానంటే ముందు నీకే నన్నునుభవించడానికి ఛాన్స్ ఇస్తే నీ మిత్రులు అభినందనీయులు. పెళ్ళి చేసుకోమంటేనే— రాస్కెల్స్.

నువే కాదు మీలో ఎవరు నన్ను పెళ్ళిచేసుకోరని తెలుసు. మీ నలుగురూ నేను పట్టుబడితే ఏ హోటల్‌కో లాక్కుపోయి మూకుమ్మడిగా రేప్ చేసి నన్ను కుక్కలు చింపిన విస్తర్ని చేసెయ్యగలరు. అప్పుడు మీ మధ్యనున్న ప్రేమకు ఏ మాత్రం అంతరాయం కలగదు. పెళ్ళికి మాత్రం మీలో ఒక్కరూ వుండకూడదు.

నాకు తెలుసు అందుకే ఒకరు తరువాత ఒకరు వచ్చేటట్టుగా పథకంవేసి వుత్తరాలు రాసి రప్పించుకున్నాను. నువ్వు ఆఖరువాడివి. నువూ నీచుడివే అని నాకు తెలియకపోదు.

ఏకాంతంగా ఒక్కడి ప్రేమలో ప్రేమో, మోసమో వుంటుంది. కానీ ఇలా నలుగురూ ఓ ఆడదాని వెంట పడ్డపుడు మాత్రం తప్పకుండా మోసం ఒక్కటే వుంటుందన్న నగ్న సత్యాన్ని ప్రతి పెళ్ళికాని ఆడపిల్లకూ తెలిసేలా చేయడానికే ఈ ప్రయోగం.

మీ నలు[illegible] అంటే నాకు ఎలర్జీ.

రేపు నేనిక్కడే కూర్చుని చదువుకుంటాను.

మీరెవరన్నా నా చాయల్లో కూర్చుని డిస్టర్బ్ చేశారో జాగ్రత్త.

గెటవుట్—

ఐసే గెటవుట్''